మరొకడు : ఆఁ ! అదో బ్యూటీ ! లారీ ఆపడానికి వేసిన ఎత్తు !

ఇంకొకడు : వాళ్లు వేసిన ఎత్తు అంటావా ? వీళ్లు వేసిన ఎత్తు అంటావా ?

వేరొకడు : వాళ్ళూ వీళ్ళూ కూడా !

అన్యుడు : అన్యాయం ! అన్యాయం ! ఆలా అనబోకండి! ఎవరి డ్యూటీవారు చేసుకుపోతూ ఎవరిబ్యూటీ వారు సార్వజనీనంగా కనబరుస్తూ వుంటారు ఈ లోకంలో.

నేను లక్షసార్లు కనిపెట్టాను ! డిస్పర్స్ ! డిస్పర్స్ !

.... ... .. .... ....

## ఓడగుట్ట

ఓ స్త్రీ సన్నంగా వుండిస్నీ. "గురుకచ, ఉరుకుచ, ఘనజఘనచ" అయి అసాధారణమైన అందం ఆనందం వెలిఋచ్చ వచ్చు చూడండీ ! అలాగ్గా ఇంపూసొంపూ వెలయిస్తూ ఆ పొద్దు గోదావరి స్రవంతీ పెద్ద మేఘాలను ప్రతిబింబిస్తూవుంది ; పెద్ద తెరచాపలో కోణంగా బారటించుకు వున్న పడవలను తేల మోస్తూవుంది ; పెద్ద యిసుక తిన్నెలను మెఱయిస్తూవుంది. "మరు న్నారీశిరోరత్నమా అమరున్నారీ శిరోరత్నమా యన్నంత లోకాతీత మనోజ్ఞమైయుంది. విలోకనాద్భుతమై ప్రవహిస్తూవుంది. నాతోపా టెవరైనా ఆ ప్రకృతీ దృశ్యం చూచినవాడై ఆ గడియప్పుడు మరొక్క చదువను వ్రాయను నేర్చినవాడు గనుక తన "డైరీ"లో "నోట్" చేసికొని వుంటే పై వర్ణనలో యతడు నాతో ఏకీభవింపక మానడు. వాని

కటువంటి దీక్షయుండియుంటే, సాక్ష్యమే కలిగియుంటే, పుటలు వెనక్కి త్రిప్పి వారం గమనించుకోమనండి. జయవారం. తేదీ 17-2-,42 వేళ ఉదయం పదిన్నర. ఆలస్యంగా కళాశాలకు పొయ్యే విద్యార్థు లొక్కొక్కడ కనిపించేరేమో ! యింతకు మినహా నాగరీక ప్రపంచం కాపడే సమయం కాదది. ఆవలి తీరపు చెట్లు గంభీరాకృతి దాల్చి కనిపిస్తూ ఉన్నాయి విస్పష్టంగా. ఆ చెట్ల ఆవల ఏదో నిప్పులేని పొగ, ఎండమావి దగాలా ఎంతో దూరం వ్యాపించుకు దిఙ్మండలపు వంపునే మంపుగొల్పుతూ వుంది. ఈవలి తీరపు నీటి వంచనే వాకి రేవుల యిదుకు చప్పుళ్లు, గట్టుపోతల త్రవ్వటు లివులు, ఎదో పిట్ట యిఱపుల్లా నా చెవుల్ని ఆకడతూన్నాయి. నా హృదయాన్ని దూరాతి దూరంగా చెదరగొడుతున్నాయి. రైలు బద్దీల మీద 'ట్రాలీ' ఎత్తి జండా కాపరుస్తూవున్నా.' ఇంజెను తెల్లగా ఈ లేస్తూవున్నా యదెవరికోసమో ?

"ఓడొస్తోం దోడొస్తోంది ! "
"నాకెక్కర కేళీవందో ! "
"నేమేటి బంగరు కొండో ! "
"నానేతి మిరాయుండో ! "
"నాపాలు కాగిన గిండో ! "
"నా పులుకు చూపుల చెందో ! "
"నా ఉలుకు తూపుల దండో ! "
"నా గోగు నులక దిండో ! "
"నాపూచ నియ్యపు కండో ! "
"నా మంచుకొన్న బిందో ! "

పై పాట నదిలో స్నానం చేస్తూవున్న ఓ బ్రాహ్మడు ఆ ఉదయం ప్రారంభించగా, ఒక రోచరణం, ఒకరోచరణంగా,

బ్రాహ్మడు బిగ్గఱగాను, అక్కడినే రేవులో రాతిమీద సేపనరగ దీసికొంటూయున్న ఓ సూద్ర అమ్మిలో వోటువుగాను. పాట పూర్తిగావించేరు. ఆనలిద్దఱూకూడా కలిసే ఆ పాట పాడేశారు ఏకమొత్తంగా; పైకి వినిపించింది బ్రాహ్మడి గొంతుక మాత్రమే!

"ఏమండో బ్రాహ్మడుగారూ! మీదేముణ్ణి మఱచిపోయి నట్టున్నారు." అంది సూద్రది. 'మాదేవుడెవరే?' యన్నాడు బ్రాహ్మణుడు. 'ఓం భూర్భువస్సా' అంది వొయ్యారంగా ఇంకా యరగదీస్తూ. 'ఆసినీ యిల్లు బంగారంగాను మాటాగా పట్టు గ్గాపకం పెట్టుకున్నావు! ఏనాటిబూరి? ఏనాటిభుక్తి? ఏంటో రాతి నరగదీస్తున్నావు నివ్వు?' 'ఏముంది? ఇఖ యరగ దీసేందుకు? సేప!' 'పదం ఆడుతున్నావు?' 'రామనామం; శ్రీరామనామం!' 'అఖరుకు అందులోబడ్డావు? ఆకాడి కొచ్చిందీ నీ బ్రదుకు?' 'నాబ్రదుకేం? అందరి బ్రదుకులూ ఆకాడికేవచ్చి నట్టున్నాయి. ఈ పొద్దు సొద్దంటు, మేజర్‌గారూకూడా అదే పాడుతూ రిజెర్వు పోలీసులుచేత నడవేయించారు హైరోడ్డంట.' "నీమాట వింటూంటే నీకున్న విగ్నానం నాకున్న దానికంటె మిన్నగా యున్నట్టగపిస్తూవుంది. సా? స్వా? దొరలుకారూ వారు." "దొరలే! అవితేం! పాప పరిహారార్ధం." "మన రాము దూరుకుంటున్నాడూ అయిన పాపులుకాని పాపులు తనని స్మరిస్తూవుంటే?" "నన్ను తమరు ఉంచుకోకపోయినా ఉంచు కున్నట్టే ఈ ఇదై పోతూ నావొంక చూస్తూ అలా పదం ఆడుతూ వుంటే నే నేంచెయ్యగలిగాను. అలాగే సీరాముఁలోరున్న— ఆయన మాత్రం నరజల్మం ఎత్తలేదూ?"—"నాను అంటే నేను కాదు "నాను" మెళ్లోనాను! కానునలభై అయింది!"——

అంతలో ఓ పెద్ద జావాబోటు అంటే వోడవంటిది—వోడేను! అయిదారు తెరచాపలున్నది. రేవులోకివచ్చి ఆగి ఊరకే జనాన్ని దింపుతూవుంది.

బ్రాహ్మణ పురుషుడూ సూద్ర వణతీ కూడా విస్తుపోయి చూస్తూన్నారు. చూస్తూ అనుకుంటూ వున్నారు. "రంగూన్ ఖాళీగాంప్లు ఖాళీకత్తెలు లాగున్నారు. దిగుతారు దిగుతారు అని అందఱూ అంటే మనం—'మేం నమ్మం! మేం నమ్మం!' అన్నాంచూడూ! లోకాని కెంతగతి పట్టింది! ఎటువంటి దుస్థితి కలిగింది." ఇలా అనుకుంటూ ఒకరివంక వొకరు మేడ చూపులు పచరిస్తూ అనగా మెడలు నిక్కించి నోటగ్రుక్క మిక్కనకుండా అన్నమాట, దగ్గఱ పడుతూన్న వోడకేసి దూడ చూపులు ప్రచరిస్తూ, అనగా చెవులు నిక్కించి ధ్వనులు వింటూ అన్నమాట, ఎలా వుండాలో అలావున్నారు. పిల పిల దిగుతున్నారు వోడనుండి అబాల గోపాలం.

"ఆ దిగే వాళ్ళల్లో ఆడుంటాదేమో? మునుపు ఏలా కాపడి పోయేమో రేవులో ఆనాడు ఈనాడూ అలాగే మనం ఇద్దఱం మళ్ళీ ఈ రేవులో కాపడి పోయేటట్టున్నాం, అడి కళ్ళకు బయట పడేటట్టున్నాం" అంది రేవులోని ప్రేయసి. బ్రాహ్మడంటా డాయూసుకు—"దిగీ దిగడంలో మళ్ళీ నన్నూ నిన్నూ చూసేడే ఈతూరి ఈ గంగలో దిగాలిసిందే. మరే దేశం పోతాడు? చూడూ! అంతా షింగి షినాన్ ఊను. ఈ గంగలో దిగి చావ వలసిందే—ఏనాటి మొగుడే? ఏనాటి రగడే? వెఱ్ఱిదానా! ఇంకా ఏమిటో ఆడొస్తాదేమో అనే నీభీతి! వస్తూనే నీదగఱ కీలా నీపీ రేవులో ఉండావు అని తిన్నగా చేరుకుంటా

దేమో అనే సీపికర్ !" "ఇక్కడి కీలా తిన్నగావచ్చి నన్ను పలకరించకపోయినా ఇంటికి చేరుకుంటాడంటారా లేదా ?" "ఇల్లు తాళంవేసి రాలేమా ?" "తాళం వేసుకునే వచ్చాను అనుకోండి ! నేను వెళ్ళేదాకా గుమ్మంలోనే కూకుంటే ?" "కుక్కలేదూ గుమ్మంలో ?" "ఆ కుక్క అదు పెంచిందే ! అది మీదకు అరుస్తుందా ? ఆణ్ణి కరుస్తుందా ?" "అయితే ఏమంటావు ?" "తిన్నగా మీతో మీయింటికి వచ్చేస్తాను." "ఆ వేపనల్లా వేతిలో వుంచుకునే ?—నా బ్రాహ్మణీకం మండి పోయిరి." "ఈ వేప నిలా నీటిలో కొగ్గేస్తాను. ఇదిగో వొగ్గేశాను."—వేపను నీటిలోకి గిరాటేస్తుంది—"నా ఆచారానికి నీవేలా పనికివస్తావే ?" "అంట్లు తోముతూ వుంటాను." "ఇంతకూ వాడు ఆ దిగుమతీ ప్రజలో వున్నాడో లేడో బాగా విదానించుకో. విదానం అన్నింటికంటె మహాదానం." "నా దహనమా ?" "నీదహనంకాదు నీదానం." "దానం చెయ్యడానికి నాకాదేముంది ?" "అదు రంగంనుంచి ఈకాడికి పంపించిన నెల నెల మనిఆర్డర్ల బాపతు పైకం ఏంచేశావు ?" "తద్దినోములని, రాత్రిగల పున్నాలని, వెంకటేశ్వరుడి యాత్తర్లని, మధురాపట్నపు మాత్తర్లని తమరే కాజేశారు. దమ్మిడీకూడాలేదు నాకాడ." "మాటాగా మొండికెత్తావు !"—"ఓడొస్తోం దోడొస్తోంది !"—రెండోవోడ రేవులోనికి వచ్చింది మొదటి వోడజనం పూర్తిగా దిగకుండానే—"మొదటి వోడ మీద వుండకపోయినా రెండోవోడ మీదైదా తప్పకుండా వుండి తీరుతాడండీ ! పదండీ ! మీయింటికి పోదాం ! ఇక్కడీలా వుండడంకాదు రేవులో మనం !" అని ఆ పణతి తానె ముందుగా

బ్రాహ్మడింటికి దారి తీస్తూవుంటే బ్రాహ్మడు మరో మాటాడ లేక కూడా ఆమెను వెంబడించాడు.

పైని జరిగివున్న సంభాషణనుబట్టి ఆ పురుషునికీ ఆ స్త్రీకీ గల జోస్తీ అనాటిమాత్రాందే కాదని పాఠకులకీపాటికి తట్టి వుంటుంది అని నా నమ్మకం. ఒకవేళ అలా తట్టి వుండకపోతే, వెనక్కు వెనక్కు సింహావలోకనంగా నివేదించబోతూవున్న ఈ దిగువ అంశములను పురస్కరించుకొని అయినా గ్రహించు కుని రహస్యంగా వుంచుకోమని నామనవి.

* * *

నదికి వరద వచ్చినట్టే నాతికి వయస్సువస్తుంది. అయితే వరద హెచ్చినకొద్దీ నది మోతెక్కి శుద్ధ మొద్దవ తారంగా కాపడుతుంది. తాచుపాం మిల మిల జర జర పోయి కొండ చిలువ బండ పద్ధతిలో పడుతుంది. వయస్సు వచ్చేటప్పటి వొయ్యారి వాలకం ఆలా గుండదు. వెనుకటికంటె నాజూకు తనం, వెనుకటికంటె సొగదనం, వెనుకటికంటె చురుకుదనం, వెనుకటికంటె దృష్టినైశిత్యం కలదైయుంటుంది. అదే మనుష్య వికృతిలో, విద్రుతిలో, ప్రకృతిలో మనువుకూ మంచికీ అనువైన తరుణం.

అలాంటి తీరైనా తిన్ననైనా మార్పు కలిగే రోజుల్లో "శుభాలమ్మ" అనే వొకానొక శూద్ర జవ్వని ఓ రెండు పుష్కరాల క్రితం పొంగి పొరలే మహోఖండ గౌతమీతోయంలో వోలలాడుతూ ఓ మంత్రంచెప్పే బ్రాహ్మణ నవవయస్కుణ్ని తన కాడకు పిల్చుకొని తనకు మంత్రం చెప్పమంది. ఆ చిన్న వాడు తక్షణం షట్ప్రాసాలు చెరిగేసినటు, కామశాసోపాదాయి

లాంచి బిగులు వినిపించగా—రంగం వెళ్ళిపోవడమే మంచిదని నిర్ధారించుకుని వెంటనే ప్రయాణమైనాడు. ఇల్లువిడిచి నావ ఎక్కేముందు గోదావరి వొడ్డుకు తిన్నగా వచ్చాడు.

గోదావరీతీరాన్ని పై వాటిలో వో ఇత్తడిబిందె శుభాలమ్మ ఇసకపెట్టి తెల్లగా తోముతూవుంటే అబ్బాయిగారు తర్పణపు నీళ్లు ఎత్తిపోస్తూవున్నట్టు ఆతోమీ ఇసుకమీద నీళ్ళు చిమ్ముతున్నాడు. శుభాలమ్మ ఊ ముసిముసి నవ్వులు నవ్వుతూ— “ఆ రెండుబిందెలు మీరీపొద్దు మాయింటికి కావిడేసి తెచ్చి పెట్టాలి. మా ఆయన మిమ్మల్ని తిండిపోతు చద్దన్నపు బ్రాహ్మడు అని అనేవాడు పోగొట్టాలి” అంది. “చద్దన్న మని వుండదే! తద్దినం అని వుంటాడు. ఇంతకూ ఏ అన్నం అయితే తనకెందుకు—తెలియకగాని—అన్నాత్—పరిజనం—.అన్నాత్ పరిషేచనం! అదటుంచు! ఘటత్వాత్ కావిడేం ఖర్మం? మూడు బిందెలూ, బిందెమీద బిందె, బిందిమీద బిందె, అలా కొండెత్తుగా పెట్టుకు నిండా ముంచుకొచ్చి మోసి పెట్టమంటే మోసిపెడతాను. నీవు నాకూడా వుండి ఊరకత్తిలా ముందు జనాన్ని తప్పించు. చాలు.” “ఊఁ అలాగే!” అంది. అనడం తడవుగా జరగడం ప్రారంభించింది పైచోద్యం. శుభాలమ్మకు మొదట తప్పించవలసిన నరమానవుడు ఆమె ధవుడే అయ్యాడు సైంధవుడిలా. పెనిమిటి శుభాలమ్మను చూస్తూ-“ నేను రంగం వెడుతున్నాను” అన్నాడు. శుభాలమ్మ- “మంచిది. అక్కడ మనవాళ్ళ నందర్నీ అడిగినానని చెప్పు” అంది. అదే పెండ్లాం పెనిమిటీలకు కడసారి ఎడబాటు మెడబాటు.

పెనిమిటి రంగం వెళ్ళిన దగ్గర్నుంచి ఓ రెన్నెళ్లు శుభా లమ్మకు రోజులు జరగడం కొంచెం కష్టమే అయింది. అబ్బాయి గారు వస్తూపోతూవున్నా అణా బేడా తన చేతిలో పెట్టేవాడేగాని మాడలు మొహరీలు ఏడనుంచి తేగలాడు? రెండోనెల గడిచి పోవడంలో ఓ మనియార్డరు ముప్పై రూపాయల్ది శుభాలమ్మ పేర రంగూన్‌నుంచి వచ్చింది. "ఎవరంపుతారు? ఆడే పంపి వుంటాడు. నా మొగుడే పంపివుంటాడు." అంటూ మనిఆర్డరు రశీదుమీద తన వేలిముద్రవేసి పోస్టుబంట్రోతుకిస్తూ బంట్రోతు నుంచి రొఖ్ఖం కూపను అందిపుచ్చుకొని—"ఈలా ఈలా నెల నెలా వస్తే నానూ కష్టపడక్కర్లేదు. అబ్బాయిగారూ కష్ట పడక్కరలేదు." అని స్వగతంలో పడింది వో నిమేషం. నాలుగోనెల వచ్చింది ఎమ్. వో. అయిదోనెల వచ్చింది ఎమ్. వో. అలా బర్మా గవర్నమెంటువారు మఱి ఇండియాకు ఎమ్. వో. లు పట్టం అన్నంతవరకు యందుకుంది డబ్బు శుభాలమ్మ. జపాన్‌వారు సిట్టాంగ్ నది దాటి పడమటి కడుగు పెట్టి రంగూన్‌మీద కదిగో ఇదిగో యంటూ కవ్విస్తున్నప్పటి నుంచీ రావడం మానేస్తే మానేసి వుండొచ్చు. ఎ. బి. డి. ఎ. పవర్సుకూ జపానుకూ పాసిఫిక్ యుద్ధం ప్రారంభించి ప్రవృద్ధి అవుతూ వుండడం వార్తాపత్రికలద్వారా పాఠకులకు బాగా పరిచితమే కాబట్టి ఆ గొడవ యిక్కడ విప్పను. కాని ఒక సందేహం వెంటనే నివారించడం మొఱుగనుకుంటాను. భార్య ననుమానించి రంగం పోయిన ఆ ముండాకొడుకు, డబ్బు, మళ్ళీ ఆ భార్యకే ఎందుచేత పంపేడు అనే సందేహం పాఠకులకు కలగొచ్చు. నిజమే అది కలగతగ్గ సందేహమే. సర్వసాధార

ఉంగా మానవ ప్రకృతిలో జరగవలసిన పనికాదు. అవితే శుభాలమ్మ అందం ఎంతటిదీ అంటే రంగం వెళ్ళిపోయినా ఆమె మగడు మఱచిపోవటానికి వీలులేనంతటిది. అనుమానాప కాళాలూ కోపాలూ అన్నీ వలపోసికొంటూ తెగ్గోసికొంటూ వచ్చినకొద్దీ శుభాలమ్మ శోభ అరవై అంతలై సాక్షాత్కరింప దొడగింది. ఆమె ముక్కు ఎవరిలోనో కొల్చేవాడు. ఆమె కన్ను ఎవరిలోనో పోల్చేవాడు. ఆమె చెంప ఎవరిలోనో తలచేవాడు. రవ్వంతలో శుభాలమ్మరూపం తేనెగవ్వలా, మువ్వవంగలా, వింతగా కనిపించేది. అలాంటి తన్మయ చింతనంలో మొదటి మూపై ఫ్రరూపాయలు తపాల్‌బట్వాడా కావించాడు. మఱి శుభాలమ్మ వేలిముద్రలో కూడిన రశీదు కాగితం తనకు చేరడం తోనే—“ అందుకుంది నాసొమ్ము. ఇదే నాభార్యాది ” అని ఆ వేలుముద్రా విశానీపేరూ రంగంలోని స్నేహితులకు స్నేహితు రాండ్రకు చూపించేవాడు. ఆమె బ్రతికివున్నట్లు ఆ వేలిముద్రలను బట్టి నెల నెల వూహించుకొంటూ-ఎం. వో. కౌపను చివర ఎన్నో సార్లు కుక్కపిల్ల జాగ్రత్త. దాని కొక్కదానికోసమే ఈపంపుతూ వున్న డబ్బు యని వ్రాయబోయి—ఇల్లు జాగ్రత్త. దాని మరమ్మతుల కోసమే ఈ డబ్బువాడు అని ఇరికించి హంసపా పెట్టబోయి—ఎదో తోచి మానేసేవాడు. ఒక్కవూపులో వాని చిత్త వైచిత్ర్యం వెల్లడి చెయ్యాలీ అంటే, ఇంటినీ, కుక్కనూ, ఇల్లాల్నీ కేటాయించే సమర్థతలేక అలా ఆ డబ్బు మూకుమ్మడిగా పంపేవాడు, ఎందుకో ఒకందుకు వక్కకైతేం కుక్కకైతే వినియోగమే అని.

ప్రకృతానికి వద్దాం. నాటి అనగా 17-2-1942 నాటి తొలివోడమాట ఎలావున్నా మలి వోడ శుభాలమ్మకు భయం గొలిపింది. ఆ భయంచేతనే బ్రాహ్మడింటికి దారితీసింది. సొంత యింటికిపోతే తన మొగుడు తప్పని సరిగా రెండో వోడ దిగి తనయింటి తలుపు తట్టక మానడని యతణ్ణి ఏలా తిరిగి స్వీకరించడమూ యని ఇలాంటి మీమాంసంతో మెల్ల మెల్లగా అడుగులో అడుగు వేస్తూవుంది. ఆమె అడుగులో తన అడుగు వేస్తూ అంతకంటె మెల్లగా నడుస్తూ వున్నాడు అబ్బాయిశాస్త్రుల్లు.

గుభాలున చప్పుడై వెనక వచ్చిన జావా వోడ పగిలి వోడ పోడా పక్క కొరగి మునిగిపోయింది. సర్వేజనం అసుఖులన్న మాదిరి యైపోయింది.

అబ్బాయి శాస్త్రుల్లు "శుభాలమ్మా!" యని కేకేశాడు. శుభాలమ్మ వెనక్కు చూచింది. "వోడ తగిలిందా పగిలిందా?" అంది. "తగులూ కాదు, పగులూ కాదు. ఓడ గలింది, ఓడ గలింది" యని పాడాడు శాస్త్రుల్లు. "అయితే నాయింటికే వెడతాను. మీయింటి కెందుకు?" యని స్వగృహోన్ముఖియై ఒంటరిగా తన చూరుకిందకు చేరుకుంది.

శుభాలమ్మ యిల్లుచేరుకునేసరికి ఆమెయొక్క గుమ్మం మెట్లమీద వారి కుక్క ఏనాటి వృద్ధాప్యపుదో ప్రాణం పోయి కాళ్ళు సాచుకు మొఖుగూ లేక మూహూర్ధం లేక శిలావిగ్రహంలాగుంది. దాని ముట్టె సన్నం, దాని చెవులు పొడుగు, కుక్క ఏపైంది సాపైందీని. అచ్చోడీ వేటకుక్క. దానికిసాటి అదే.

జనంతోకూడిన వోడ పగిలినా రానిదుఃఖం, ఆ చనిపోయిన కుక్కను చూడ్డంలో శుభాలమ్మ కెక్కడలేని వెక్కుతోను వచ్చేసింది.

మఱి నెలమీదనెల నెలమీదనెల ఎన్ని నెలలు పైబడ్డా ఆమెకు మనియార్డరు లేదు. "ఏమండీ అబ్బాయి శాస్త్రిగారూ!" అంటే "నీకు అయిదారు నెలల్లో అబ్బాయి కలుగుతాడు" అని అనడం తప్ప మహాశయుడు ఆమెకు మఱి రో-అసరా కాలేదు: గో-అసరా కాలేదు. పోనీ "ఓడ కాకోలు! ఓడ! ఓడ: ఓడ!" అని గోదావరిమీద మఱెన్నిసార్లు పరీక్షించినప్పటికిన్ని అన్నిసార్లూ శుభాలమ్మకు ఆచూపు "ఉడుపతికళ" అయి అస్తమించి పోయేని. అస్తమించి పోయేని. అస్తమించి పోయేని!

.... .... .... ... ....

# విధాతృని మోసము

గాడిదల సంఖ్య యభివృద్ధి అవుతూ వున్నదన్నా, గొడారాళ్ళ సంతతి మితిమీరి పోతూ వున్నదన్నా, గొప్పవారి జనాభా తామర తంపరగా పెరిగిపోతూ వున్నదన్నా, అన్నింటికీ కారణం వొకటే. విధాతృని శాసనము. అయితే ఈ శాసనము ఒకరిపట్ల మోసంగాను. ఒకరిపట్ల వికాసంగాను పరిణమిస్తూవుంది.

ఉదాహరణ కొట్టే దూరం మనం వెళ్ళనక్కర్లేదు. చేరువనే దృశ్యం కానవస్తూవుంది—రెండు వెదురు ముక్కలు ఇటొకటి అటొకటి పాతి వాటిమధ్యను చిన్న డోల యమర్చి నెల పురిటి పసిపాపను యందులో బరుండపెట్టి, పచ్చి బాలెంత రాలు కూలిపని చేసుకుంటూ వుంది. నాగరికుల నడుమ ఓ అనాకార.—అనాకార యని భ్రష్టకేశానా? భ్రాకేశానా? ఆమె భర్త యక్కణ్ణే ఆమెతోపాటు పాటుపడుతూ తన భార్యకంటె